“ఎవరైతే స్వయంగా తమకు తామే అన్యాయం చేసుకున్నారో వారి ఇళ్లలోనికి (ప్రాంతము లోనికి) ప్రవేశించకండి, మీరు ఏడుస్తూ ఉన్న స్థితిలో ఉంటే తప్ప

అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: “మేము రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ‘అల్-హిజ్ర్’ ప్రాంతాన్ని దాటినాము. దాటుతున్నపుడు ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం మాతో ఇలా అన్నారు: “ఎవరైతే స్వయంగా తమకు తామే
అన్యాయం చేసుకున్నారో వారి ఇళ్లలోనికి (ప్రాంతము లోనికి) ప్రవేశించకండి, మీరు
ఏడుస్తూ ఉన్న స్థితిలో ఉంటే తప్ప. లేకపోతే వారికి చుట్టుకున్న ఆపదే మీకూ చుట్టుకొనవచ్చును.” అలా పలికి ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లం త్వరత్వరగా ఆ ప్రాంతాన్ని వెనుక వదిలి సాగిపోయినారు.” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సమూద్ ప్రజల నివాసాల గుండా వెళుతున్నప్పుడు, శిక్షించబడిన మరియు తమకు తామే అన్యాయం చేసుకున్న వారి ఇళ్లలోకి ఎవరూ ప్రవేశించకూడదని ఆయన నిషేధించారు, ఏడుస్తూ మరియు వారికి పట్టిన దుస్థితిని గురించి ఆలోచిస్తూ, వారికి సంభవించిన ఆపద తనకు కూడా వస్తుందేమోనని భయపడుతూ ఉన్న స్థితిలో తప్ప. తరువాత, ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం తన గుర్రాన్ని త్వరగా వెళ్ళమని ఆజ్ఞాపించి, ఆ ప్రాంతాన్ని వదిలి త్వరత్వరగా వెళ్ళిపోయినారు.

http://www.sunnah.global/hadeeth/te/show/66294